క్లుప్తంగా

విద్యార్థులకు 2కే రన్



గోపాల్‌పేట: యూత్, విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండాలని, అలా ఉంటేనే చదువు లోనూ రాణిస్తారని రేవల్లి ఎస్‌ఐ మల్లేష్ అన్నారు. బుధవారం నేషనల్ యూత్‌డే సంద ర్భంగా రేవల్లి మండలంలోని నాగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8, 9, 10 తరగతి విద్యార్థులకు 2కే రన్ నిర్వహిం చారు. పోటీలో మొత్తం నలభై మంది విద్యార్థులు పాల్గొన్నారు. నాగపూర్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి కొత్త బండరా విపాకుల స్టేజీ వద్దకు రెండు కిలో మీటర్ల రన్నింగ్ నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందిం చారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్



పెద్దేరు: పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల అర్థశాస్త్ర అధ్యాపకుడు ప్రదీప్‌కుమార్ మంగళ వారం ఉస్మానియా యూని వర్సిటీ నుంచి గౌరవ డాక్ట రేట్ పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్టారెడ్డి పర్యవేక్షణలో 'రోల్ ఆఫ్ ఎన్‌జీఓస్ ఇన్ వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ రంగారెడ్డి జిల్లా ఆఫ్ ఏపీ' అనే అంశంపై పరిశో ధన చేయడంతో డాక్టరేట్ లభించిందని ప్రదీ ప్‌కుమార్ తెలిపారు. వాటర్ షెడ్స్ వల్ల నీటి సుస్థిరత పెరిగి రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడుతాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సత్ప్రవర్తన ముఖ్యం



కొత్తకోట రూరల్ (పెద్దమందడి): పాఠశాల స్థాయిలో విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉం డాలని మనిగిల్ల జెడ్పీహెచ్ హెచ్‌ఎం శంకర్‌గౌడ్ అన్నారు. పాఠశాలకు వచ్చే బాలురు హేర్ స్టైల్ విషయంలో ఇష్టానుసారం చేయించుకొని వస్తుండటంతో వారిని పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు హేర్ కటింగ్ షాపుకు తీసుకె ళ్లి సొంత ఖర్చులతో హేర్ కటింగ్ సరిచేయిం చారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి కటింగ్ తీరు మార్చుకోవాలని సూచించారు. చదు వుతో పాటు సంస్కారం నేర్చుకోవడం అల వాటు చేసుకోవాలన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం



ఖిల్లాఘనపురం: మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 'జై జవాన్ జై కిసాన్' నినాదానికి ప్రాణం పోసింది మహానుభావుడు శాస్త్రి అన్నారు. ప్రధాన మం త్రిగా, రైల్వేమంత్రిగా, హోం మంత్రిగా సమర్థ పాలన అందించిన ధీరుడని కొనియాడారు. కార్యక్రమంలో వడ్డె భూమయ్య, వల్లాటి శ్రీని వాసులు, బండారి నరసింహ, వనకం చం ద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అభినందన



వనపర్తి టౌన్: జానపద గీతంలో ఈనెల 9, 10వ తేదీల్లో నిర్వహించిన యువజనోత్సవ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ద్వితీయ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మునీశ్వరి బృందాన్ని మెమొంటోలతో అభినం దించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పోతురాజు శ్రీనివాస్, సీని యర్ అధ్యాపకులు అయోధ్య, రాములు, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల

పాన్‌గల్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఐదో మహాసభలు రంగారెడ్డి జిల్లా మన్నెగూడ, సాగర్‌రోడ్‌లో ఈనెల 13, 14వ తేదీల్లో జరిగే సభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. బుధవా రం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠ శాల ఆవరణలో మహాసభల పోస్టర్లను కాం ప్లెక్స్ హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఆవి ష్కరించారు. కార్యక్రమంలో బద్రూనాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అతివేగంతో ప్రాణాపాయం!

- ఆందోళనకరంగా రోడ్డు ప్రమాదాలు
- నెల రోజుల్లో ఇద్దరి దుర్మరణం
- రోడ్లు బాగు చేయడంతో వేగంగా దూసుకెళ్తున్న వాహనాలు



ఏదుట్ల సమీపంలో సూచికబోర్డు లేకుండా ఉన్న ప్రమాదకర మలుపు

గోపాల్‌పేట: మండలంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. గుంతలమయంగా ఉన్న రోడ్లకు మరమ్మతు చేసి కొత్త తారు వేయడం తో వాహనాల వేగం పెరిగింది. ఏళ్లుగా ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో రోడ్లు బాగాలేక వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. గోపాల్‌పేట మండలంలో ఆర్‌అండ్‌బీ రోడ్లు, పీఆర్ శాఖల ఆధ్వర్యంలో కొత్తగా బీటీ రోడ్లు వేశారు. గతంలో రోడ్లు గుంతమయంగా ఉన్నప్పుడు నెమ్మదిగా వెళ్లిన వాహనదారులు రోడ్ల నిర్మాణం పూర్తి కావడంతో అదుపు మించిన వేగంతో దూసుకెళ్తున్నారు. దీంతో వాహనాలను అదుపు చేయలేక ప్రమాదాలు చోటుచేసుకోగా.. వాహనదారులు మృత్యువాత పడుతుండగా చాలా మంది గాయాలపాలవుతున్నారు. ఉన్నతాధికా రులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకో కుంటే మరిన్ని ప్రమాదాలు జరగకుండా నిలువరిం చే అవకాశం ఉందని ప్రజలు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

మండలంలో నెల రోజుల క్రితం ఏదుల నుంచి గోపాల్‌పేట వరకు డబుల్‌లైన్ బీటీ రోడ్డు పూర్తి చేశారు. బుద్దారం నుంచి చిట్యాల రోడ్డు గతంలోనే పూర్తయింది. గోపాల్‌పేట నుంచి తాడిపర్తి, గోపా ల్‌పేట నుంచి బుద్దారం డబుల్‌లైన్ బీటీ రోడ్డు పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. అయితే నవం బర్ 27న రాత్రి వనపర్తి నుంచి బుద్దారం వెళ్తుండగా ఓ కంటెయినర్ వాహనం బైకును ఢీకొట్టడంతో శ్రీహరి అనే యువకుడు తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. అదే ప్రమాదం లో మరో యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. బుద్దారం గ్రామానికే చెందిన ఏఆర్ కానిస్టేబుల్ శివకుమార్ డిసెంబర్ 28న రాత్రి సమయంలో వన పర్తి వెళ్తుండగా మలుపు వద్ద బైకు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న కరెంటు పోల్‌కు ఢీకొని అక్కడిక క్కడే మరణించాడు. ఏదుట్ల రోడ్డులో సైతం ప్రమా దాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామాల మధ్య నుంచి కూడా వాహనాలు ఎక్కువ వేగంగా వెళ్తున్నా యని, చిన్న పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటాలంటేనే భయపడాల్సిన పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. ప్రధాన రహదారుల మలుపుల వద్ద సూచికబోర్డులు సైతం ఏర్పాటు చేయించి వేగాన్ని నివారించేందేలా పోలీసుల ద్వారా అవగాహన కల్పించాలని అభిప్రాయపడు తున్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



చీర్కపల్లి నుంచి గోపాల్‌పేట వరకు డబుల్ రోడ్డు పూర్తయిం ది. చాలా సంతోషంగా ఉంది కానీ రోడ్డు మలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఏదుల, చీర్కపల్లి గేటు, గొల్లపల్లి గేటు, చెన్నారం వద్ద, కేశంపేట గేటు, ఏదుట్ల వద్ద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తే బాగుంటుంది. అంతేకాకుండా స్పీడు కంట్రోల్‌పై కూడా పోలీసులు అవగాహన వాహనదారులకు కల్పించాలి.

– మహేష్, చీర్కపల్లి, రేవల్లి మండలం

అవగాహన కల్పిస్తున్నాం



వాహనదారులకు ఎప్పటికప్పు డు అవగాహన కల్పిస్తున్నాం. ద్విచక్రవాహనదారులు హెల్మె ట్లు ధరించి వాహనాలు నడపా లి. దాంతో పాటు ట్రాఫిక్ రూ ల్స్ పాటించాలి. బుద్దారం సమీ పంలో జరిగిన ప్రమాదాలు రెండూ రాత్రి సమ యంలో జరిగినవే. మలుపుల వద్ద ఆర్‌అండ్‌బీ వాళ్లు సూచికబోర్డులు ఏర్పాటు చేస్తారు. ప్రమాద తీవ్రతను ఆర్‌అండ్‌బీ అధికారులు దృష్టికి తీసుకె ళ్లి, నివారణ చర్యలు చేపడతాం.

– నవీద్, ఎస్‌ఐ, గోపాల్‌పేట

పొలిమేర ఆలయాలకు రక్షణ కరువు



అమరచింత శివారులో జములమ్మ ఆలయం

అమరచింత: పట్టణంలోని పొలిమేరల్లో ఉన్న ఆల యాలకు రక్షణ కరువైంది. గుర్తు తెలియని దుండ గులు ఆలయాల్లో చొరబడి వెండి, బంగారు ఆభరా లతో పాటు హుండీలను కొల్లగొడుతున్న సంఘట నలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణ శివారులో ఉన్న జములమ్మ ఆలయం వద్ద పదిహేను రోజుల కిందట గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అమ్మవారి వెండి నగలను దోచుకెళ్లారు. విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. పట్టణంలోని శివారులోని పోచమ్మ, ఎల్లమ్మ ఆల యంతో పాటు ప్రధాన ఆలయాల రహదారులపై, ఆలయాల్లో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే దోపిడీలను నివారించే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అంతంత మాత్రనే ఉండటంతో బైక్ దొంగతనాలు సైతం జరుగుతున్నాయని వాపోయారు. పది రోజుల కిం దట ఎస్‌ఆర్ రెస్టారెంట్ ఎదుట ఆపిన బైక్‌ను దొం గిలించారని బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన ఎస్‌ఐ శివనాగేశ్వర నాయుడు బైక్‌ను రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు. దొంగత నాలను నివారించడానికి రాత్రి పూట గస్తీ నిర్వహిస్తూ పెట్రోలింగ్ చేపడుతున్నామని ఎస్‌ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కొత్తకోటలో రాములమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట: పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు చాకలి వెంకటేష్ తల్లి రాచాల రాముల మ్మ(70) కొంతకాలంగా అనారోగ్యంగా బాధప డుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. స్థానిక బీఆర్‌ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలు సుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం కొత్తకోటకు చేరుకొని రాములమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, చెన్నకేశవరెడ్డి, విశ్వేశ్వర్, భీంరెడ్డి, గాడీల ప్రశాంత్, అయ్యన్న, శ్రీనివాస్‌జీ, వెంకటేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

పెద్దేరు రూరల్ (శ్రీరంగాపురం): మండలంలోని నాగరాలకు చెందిన అస్కాని ఆనంద్‌సాగర్ మంగళ వారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెం దారు. బుధవారం విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, గోల్డ్ బాలస్వామి, ఎల్ల స్వామి, వివిధ పార్టీ నాయకులు ఆయన మృ తదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాసన మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించారు. కార్యక్రమంలో నాగరాజు, ఆశన్న, శంకర్ తది తరులు పాల్గొన్నారు.

బుచ్చన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

అమరచింత: పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్ల పెద్ద బుచ్చన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణానికి చెం దిన గొల్ల బుచ్చన్న (75) కొన్ని రోజులుగా అనారో గ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేశం నాగరాజు గౌడ్, కె.ప్రశాంత్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్ బుధవారం మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో మక్తల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసిం హులు నాయుడు, అరుణ్‌కుమార్, జుబేర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



విజయ్‌చందర్

వనపర్తి టౌన్: పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా చీర్ల విజయ్‌చందర్ నియమితులయ్యారు. పట్టణా ధ్యక్షుడి బరిలో పలువురు నాయకులు పోటీపడిన ప్పటికీ మాజీ మంత్రి చిన్నారెడ్డి ప్రత్యక్షంగా సేకరిం చిన అభిప్రాయ సేకరణలో అత్యధికులు విజయ్ చందర్ వైపు మొగ్గుచూపడంతో మంగళవారం విజ యచందర్‌ను పట్టణాధ్యక్షుడిగా నియమిస్తూ ఆయన పీసీసీ ఆమోదానికి పంపారు. పట్టణాధ్య క్షుడి నియామకానికి పీసీసీ ఆమోదం లభించడంతో బుధవారం అధికారికంగా నియమించినట్లు సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్ ద్వారా వెల్లడిం చారు. 2014లో మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలుపొం దిన చందర్ 2019 పుర ఎన్ని కల్లో ఓటమి చవిచూశారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుండటంతో త్వరలో రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో చందర్ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. పట్టణాధ్యక్షుడిగా ఎన్నికైన విజ యచందర్ మాట్లాడుతూ చిన్నారెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని, కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా వనపర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కమిటీలకు అధ్యక్షుల నియామకం పూర్తయినప్పటికీ పీసీసీ ఆమోద ముద్ర వేయకపోవడంతో ప్రకటించలేదు.

మహనీయుల క్యాలెండర్ ఆవిష్కరణ



చిన్నంబావిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జూపల్లి కృష్ణారావు

మదనాపురం: మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కమిటీ రూపొందించిన మహనీయుల మల్టీకలర్ క్యాలెండ ర్‌ను తహసీల్దార్ నరేందర్, ఎస్‌ఐ మంజునాథరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, వ్యవసా య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, కాంగ్రె స్ నాయకులు జగదీశ్, చెన్నయ్య, వెంకటేష్, మొ గులన్న, నాగన్న, అజయ్, మన్నెం పాల్గొన్నారు.

చిన్నంబావి: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ ఉద్యమ నేపథ్యం, జూపల్లి హయాంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన నూతన సంవ త్సర క్యాలెండర్‌ను బుధవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జూపల్లి కృష్ణారావు ఆయన అనుచరులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమం లో రామచంద్రారెడ్డి, కృష్ణప్రసాద్ యాదవ్, బీచుప ల్లి యాదవ్, సాగర్‌రావు, రంజిత్‌కుమార్, వర్ధమాన్ బిచ్చన్న, గోవింద్ యాదవ్, మోహన్‌యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లల గుర్తింపునకే ఇంటింటి సర్వే



పాన్‌గల్‌లో బడిబయటి పిల్లలకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

పాన్‌గల్: మండలంలోని జమ్మాపూర్‌లో బుధవారం బడి బయటి పిల్లల గుర్తింపునకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 6 నుంచి నుంచి 19ఏళ్ల వయసున్న వారి వివరాలను తెలుసు కునేందుకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, అం గన్‌వాడీ టీచర్లతో కలిసి సర్వే నిర్వహించి, గుర్తిం చిన పిల్లల పేర్లు, తల్లిదండ్రుల పేర్లు, ఆధార్ కార్డు వివరాలను నమోదు చేసుకొని వారందరిని బడికి పంపే విధంగా తల్లిదండ్రులను ఒప్పిస్తున్నట్లు ఎం ఈఓ పేర్కొన్నారు. గ్రామంలో బడి బయట గుర్తిం చిన ఇద్దరి విద్యార్థులను బడిలో చేర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం పరిశీ లించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీరాశేఖరాచారి, సీఆర్పీలు గోవింద్‌నాయక్, ఐఈఆర్పీలు నరేందర్, సంతోష్ పాల్గొన్నారు.

గోపాల్‌పేట: పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉం డే పిల్లలను తల్లిదండ్రులు వెంటనే బడికి పంపాలని సీఆర్పీ అమృత కోరారు. బుధవారం ఆమె పొలికె పాడు, ఆముదాలకుంటతండా హెచ్‌ఎంలు, ఉపా ధ్యాయులతో కలిసి ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు. మొత్తం ఎనిమిది మంది విద్యార్థులను గుర్తించి బడిలో చేర్పించామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సంతోష్‌కు మార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీ

అమరచింత: పది రోజులుగా నిలిచిన రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభ మయింది. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న 24 రేషన్ షాపులకు రెండో తేదీ నుంచే రేషన్ బియ్యం చేరుకున్నా.. కేంద్రం వాటా, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతెంత అంటూ బియ్యం పంపిణీ ప్రక్రియ వాయిదా పడింది. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా మరో ఏడాది పాటు రేషన్ అందిస్తున్నామని ప్రక టించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల ప్రకారం ఒక్కొక్క లబ్ధిదారుడికి 10 కిలోల రేషన్ బియ్యం అందించాలి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాటా మాత్రమే రేషన్ డీలర్ల వద్ద ఉండటం తో వాటిని లబ్ధిదారులకు అందించాలని అధికా రుల నుంచి ఆదేశాలు అందాయి. దీంతో బుధ వారం నుంచి రేషన్ బియ్యాన్ని డీలర్లు యూనిట్‌కు 5 కిలోల ప్రకారం అందించారు.

వడ్డె ఓబన్నకు ఘన నివాళి



గోపాల్‌పేటలో వడ్డె ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూర్: వడ్డెరుల ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న జయంతిని ఆసంఘం నాయకులు ఘనంగా నిర్వ హించారు. బుధవారం స్థానిక గాంధీచౌక్‌లో ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వడ్డెరులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదు కోవాలని, బండపై హక్కులను కల్పించాలని నాయ కులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటన్న, రాములు, గోపాల్, శివన్న, గోవిందు, మాసన్న, చినరాయుడు, శ్రీనివాసులు, చెన్నయ్య ఉన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలో వడ్డె ఓబన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతలు, రాజకీయ నాయకులు సహకరిస్తే వచ్చే ఏడాది నాటికి గోపాల్‌పేటలో వడ్డె ఓబన్న విగ్ర హాన్ని ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. కార్య క్రమంలో వడ్డె గోపాల్, కోదండం, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకొని మండల కేం ద్రంలోని బస్టాండు వద్ద వడ్డెర జిల్లా అధ్యక్షుడు వడ్డె భూమయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజనేయులు, శేఖర్, రాజు, కానిస్టేబుల్ మునిస్వామి నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

వీపనగండ్ల: మండలంలోని రైతులు పూాన పద్ధతిన కాకుండ ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటిం చడం వల్ల అధిక లాభాలను పొందొచ్చని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రమ్‌సీడర్‌తో వరి సాగు వల్ల కలిగే లాభాలు అనే అంశం పై రైతులకు అవగాహన కల్పించారు. అధిక మొత్తంలో క్రిమిసంహారక మం దులు వాడటం వల్ల భూమి సారం కోల్పోతుందని, సేంద్రీయ ఎరువులు వాటడం వల్ల పంటల దిగుబడులు పెరుగుతాయన్నారు. డ్రమ్ సీడర్ వరి సాగుతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని పొంద వచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ రజిత, పలువురు రైతులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ

వనపర్తి క్రైం: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తెలం గాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని, వైద్య ఖర్చులకు నిధులు కూడా విడుదల చేస్తాం దని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఎంసీ హెచ్ ఆవరణలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, మెడికల్ కళాశాల సమీపంలో రూ.3.60 కోట్లతో నిర్మించే సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనానికి కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషాతో కలిసి ఆయన శంకు స్థాపన చేశారు. అనంతరం అక్కడే రెడ్‌క్రాస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన జనరిక్ ఫార్మసీని ప్రారం భించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రవిశంకర్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డా. నరేంద్రకుమార్, డా. రాజ్‌కుమార్, ప్రొ. కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆగ్రహం..

మాత, శిశు సంరక్షణ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి వసతిని పరిశీలించిన కలెక్టర్ షేక్ యాస్మి న్‌బాషా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు పూర్తయిన తర్వాత పెయింటింగ్ వేయకపో వడం, కనీసం బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవ డంపై నిర్లక్ష్యం ఏమిటని నిలదీశారు. వెంటనే అక్క డున్న వైద్యాధికారులు, ఇతరులు తాగునీటి వసతి వద్ద వెంటనే డ్రింకింగ్ వాటర్ అని పేపర్ స్టిక్కర్ అతికించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వనపర్తి: జిల్లాకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి నిరంజన్‌రెడ్డి రూ.48.20 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను 150 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు.

ధనుర్మాస పూజలు



వనపర్తి క్రైం: జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం వెంకటేశ్వర నామస్మరణలతో మారుమ్రో గింది. ధనుర్మాస 27రోజు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం 108 గంగాలు, పాయసం, పాలు, చక్కెర, బియ్యం, నెయ్యి, ఇతర సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకం చేశారు. ప్రత్యేకంగా లావణ్య అనే భక్తురాలు ముగ్గుతో వేసిన రామానుజాచార్యులు కూడరై పాశ స్వామివా రికి విన్నవం చిత్రపటం అందరిని ఆకట్టుకుంది. ఈ ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు 108 గంగాలను వితరణ చేశారు.

హైదరాబాద్ బస్సు నడిపించాలి

వీపనగండ్ల: కొల్లాపూర్ డిపో నుంచి తూముకుంట, వల్లభాపురం మీదుగా హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసును మండల కేంద్రం మీదుగా నడపాలని కల్వరాలకు చెందిన అయ్య న్నగౌడ్ డిపో అధికారులను కలిసి విన్నవించారు. హైదరాబాద్ వెళ్లేందుకు అనువైన బస్సు వసతి ఉన్నప్పటికీ.. మండల కేంద్రం మీదుగా రాకపోవ డంతో కల్వరాల గ్రామస్తులు ఇబ్బందులకు గురవు తున్నారని వివరించారు. ఎక్స్‌ప్రెస్ సర్వీసును మం డల కేంద్రం నుంచి కల్వరాల, వల్లభాపురం గ్రామాల మీదుగా నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

వనపర్తి క్రైం: వివేకానంద 160వ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని వనపర్తి వివేకానంద ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చల్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచానికి మార్గ నిర్దేశం చేసిన వ్యక్తి స్వామి వివేకానంద అని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గురు వారం వనపర్తిలో ఉదయం 9గంటలకు వివేకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిచ్చయ్య, కోటేశ్వర్ రెడ్డి, బొడ్డుపల్లి పరశురాం, బండారు కుమారస్వామి, పోచ రవీందర్‌రెడ్డి, రాం రెడ్డి, హిందూవాహిని అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



ఖిల్లాఘనపురం: క్రీడల వల్ల మానసికోల్లాసం కలు గుతుందని ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, ఎస్‌ఐ వెంకటేష్‌గౌడ్, ఖిల్లాఘనపురం సర్పంచ్ వెంకటరమణ అన్నారు. మండల క్రాంతి క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీ లను బుధవారం మండల కేంద్రంలోని మినీ స్టేడి యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అండర్ 16, 18, 20 విభాగాల్లో బాల బాలికలకు పరుగు పందెంతో పాటుగా షాట్‌పుట్, లాంగ్ జంప్ తది తర పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనం తరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

పాన్‌గల్: క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని కలిగిస్తాయని ఎస్‌ఐ నాగన్న అన్నారు. బుధవారం మండలంలోని రాయినిపల్లిలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భం గా నిర్వహిస్తున్న రాయినిపల్లి ప్రీమియమ్ లీగ్ క్రికెట్ పోటీలను ఎస్‌ఐ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ యువత పోటీలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని సూచిం చారు. ఓటమి గెలుపుకు నాంది కావాలన్నారు. ఈ పోటీలకు మొత్తం ఏడు టీంలు పాల్గొం టున్నాయి. సర్పంచ్ సుఖేందర్‌నాయుడు పోటీల్లో గెలుపొందే జట్లకు మెమొంటో లను అందజేస్తారని నిర్వాహకులు పేర్కొ న్నారు. కార్యక్రమంలో అంజి, రఘు, స్థానిక యువత తదితరులు పాల్గొ న్నారు.

సంక్రాంతి అంటేనే రైతుల పండుగ



పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లిలోని లిటిల్ స్టార్ హైస్కూల్‌లో బుధవారం సంక్రాంతి సంబరా లను ఘనంగా నిర్వహించారు. సంబరాల్లో భాగం గా పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు, గాలిప టాల ప్రదర్శన, ఎడ్లబండి, గంగిరెద్దు ప్రదర్శనలు, భోగిమంటలు, బతుకమ్మ పాటలకు నృత్యాలు, బొ మ్మైద్దు, కోలాటం వంటి కార్యక్రమాలతో పల్లె సం స్కృతిని తెలియపర్చే కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ ఉత్సవాలను ఉద్దేశించి ట్రస్మా రాష్ట్ర నాయకుడు ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివా స్‌గౌడ్, ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లా డారు. సంక్రాంతి పండుగ అంటేనే పల్లె వాతావ రణం, పాడి పం టలు, భోగిమం టలు, ముగ్గుల పోటీలు గుర్తుకు వస్తాయన్నారు. ఈ పండుగ సమయం లో రైతులు పండిం చిన పంట చేతికి వచ్చి వారికి లాభం చేకూరుస్తుంది కాబట్టి దీనిని రైతుల పండుగ అని కూడా అం టారని తెలిపారు.